WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 307 శనివారం 14 -3-2026 | పేజీలు : 4 | వెల : 5-00

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు



- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం
- సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

హైదరాబాద్,నవతరం

తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది

2 లో



## ఆవిష్కరణలు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్:

- ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్
- వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజ
- పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు
- యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది

2 లో

## సెక్స్ రాకెట్‌లో గేట్స్ మొదలు ట్రంప్ వరకు



- సెక్స్ రాకెట్ గుట్టు ఉందనే ఇరాన్‌పై దాడులు
- మాజీమంత్రి చింతా మోహన్ వ్యాఖ్య
- ఇరాన్‌లోని టెహ్రాన్‌లో వీరి న్యూడ్ రహస్యాలు, వీడియోలు, ఫోటోలు ఉన్నాయ

వివరాలు 2లో

## భారతి బిల్డర్స్ సంస్థకు

### రూ. 4,74,17,729 కోట్ల భారీ జరిమానా

- చట్టవ్యతిరేక ప్రీ-లాంచ్ స్కీమ్ పేరుతో డబ్బు వసూలు
- పలు నిబంధనలు ఉల్లంఘన కారణంగా డిఫాల్టర్ ప్రమోటర్‌గాప్రకటన
- కొనుగోలుదారులకు 60 రోజుల్లో నగదు వాపసు చేయాలని ఆదేశాలు
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రెరా అథారిటీ



2 లో




## మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

- శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా
- 20 టిఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం
- అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది
- ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం
- వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు
- నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు
- మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?
- మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

*|| మూసి అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ||*

హైదరాబాద్,నవతరం

రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు,

2 లో



## మూసీ ప్రక్షాళనను ఎప్పుడూ వ్యతిరేకించలే

- ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం
- మూసీ నీటితో రైతులకు మేలు జరిగితే స్వాగతిస్తాం
- మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి
- పదేపదే బిజెపిని విమర్శించడం అపండి
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

## గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు



- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు
- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి
- గ్యాస్ కొరత పై జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి
- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దు
- గృహ,ఆసుపత్రులకు,విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ ,ఆశ్రమాలకు ప్రాధాన్యత
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ
- కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, నవతరం

అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు

2 లో

## వేమన పేరుతో యూనివర్సిటీ ఏర్పాటు ప్రేరణాత్మకం



2లో


వైవియు స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్‌నజీర్



## ఇరాన్ అధ్యక్షుడు మసౌద్‌కు ప్రధాని మోడీ ఫోన్

- ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలు
- 'ఇరాన్ ప్రెసిడెంట్ డాక్టర్ మసౌద్ పెజెష్కియాన్‌తో ప్రాంతీయ పరిస్థితులపై చర్చించాను.
- శాంతి, స్థిరత్వానికి దేశం నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, సమస్యల పరిష్కారం కోసం చర్చలు,
- పరిస్థితులు విపరీతం వైపు దారితీయడంపై ఆందోళన

2లో




## ముగిసిన ఇంటర్ పరీక్షలు

- ప్రశాంతంగా ముగిసాయన్న బోర్డు
- ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమైన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు

2 లో

వేమన పేరుతో యూనివర్సిటీ

## ఏర్పాటు ప్రేరణాత్మకం

కడప,మార్చి13: పట్టభద్రులు దేశాభివృద్ధిలో కీలకభూమిక పోషించాలని, సృజనాత్మక ఆవిష్కరణలు, వినూత్న పరిశోధనలతో మరింత రాణించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. కడపలో యోగి వేమన యూనివర్సిటీ స్నాతకోత్సవాలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లా ప్రముఖ తత్వవేత్తలు, కవులు, మేధావులు, స్వాతంత్య సమరయోధుల పుట్టినిల్లు అని పేర్కొన్నారు. ఈ జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. దేవుని కడప, పెద్దదర్గా, సెయింట్ కేథడ్రల్ వంటి క్షేత్రాలు ఇక్కడ ఉన్నాయన్నారు. ప్రఖ్యాతకవి, తత్వవేత్త, సామాజిక సంస్కర్త యోగి వేమన పేరు మీద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం ప్రేరణాత్మకమని పేర్కొన్నారు. రెండు దశాబ్దాల్లో యోగివేమన యూనివర్సిటీ సాధించిన పురోగతి అభినందనీయమన్నారు.

## సెక్స్ రాకెట్‌లో గేట్స్ మొదలు ట్రంప్ వరకు

శ్రీకాకుళం,మార్చి13 సెక్స్ రాకెట్‌లో మన దేశానికి చెందిన కొంతమంది పెద్దలు ఉన్నారని, వారి పేర్లు త్వరలో బయటకు వస్తాయని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతా మోహన్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఒక హోటల్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రంప్ మొదలుకొని మైక్రోసాఫ్ట్ అధినేత వరకు సెక్స్ రాకెట్‌లో కూరుకుపోయారన్నారు. ఇరాన్‌లోని టెహ్రాన్‌లో వీరి న్యూడ్ రహస్యాలు, వీడియోలు, ఫొటోలు ఉన్నాయనే అనుమానంతో అమెరికా, ఇజ్రాయిల్ దాడి ప్రారంభించిందన్నారు. యుద్ధం ప్రారంభించే రెండు రోజులు ముందు ప్రధాని నరేంద్ర మోడీ ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లారని, దీనిపై ప్రజలందరూ ఆలోచించాలని అన్నారు. ఇరాన్‌పై యుద్ధం వల్ల ప్రపంచ దేశాలు సంక్షోభంలోకి వెళ్లాయని, మూడు నెలలకోసారైనా గ్యాస్ సిలిండర్ వస్తుందన్న నమ్మకం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ అవినీతికి కేరాఫ్‌గా మారిపోయిందని, కార్పొరేట్లకు 99 పైసలకు ఎకరా భూమి ఇస్తున్నారని, పేదలు, జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అదానికి అమ్మాలని చూస్తున్నారని, ఆ ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు షణ్ముఖరావు పాల్గొన్నారు.ద

## ఆకలిగా ఉందని పకోడి తెమ్మన్న భార్య

లక్నో,మార్చి13: భర్తను పకోడి తెమ్మనిచెప్పి పంపిన భార్య అతను తిరిగి వచ్చేసరికి ప్రియుడితో జంప్ అయ్యింది. ఉత్తరప్రదేశ్÷-లో ఈ ఘటన జరిగింది. పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవలే పెళ్లయిన ఈ యువ జంట బస్సులో బస్టాండ్‌కు చేరుకున్నారు. మరో బస్సు ఎక్కేందుకు వేచి ఉన్నారు. తనకు ఆకలిగా ఉన్నదని పకోడీలు తీసుకురావాలని భర్తకు భార్య చెప్పింది. అతడు కొని తెచ్చేసరికి మరో వ్యక్తితో ఆమె పారిపోయింది. దీంతో భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు చేశాడు. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అమ్రోహా జిల్లాకు చెందిన ప్రీతమ్ సింగ్‌కు రాంపూర్ జిల్లాకు చెందిన 18 ఏళ్ల రిమ్‌జిమ్‌తో గత ఏడాది డిసెంబర్ 1న పెళ్లి జరిగింది. ఇటీవల హోలీ పండగ కోసం ఆమె తన పుట్టింటికి వెళ్లింది. కాగా, భార్యను ఇంటికి తీసుకెళ్లేందుకు ప్రీతమ్ సింగ్
అత్తవారింటికి వెళ్లాడు. మార్చి 9న భార్య రిమ్‌జిమ్‌తో కలిసి బస్సులో ప్రయాణించాడు. మరో బస్సు మారేందుకు బిలారి బస్టాండ్ వద్ద వారు దిగారు. తమ ఊరు వెళ్లే బస్సు కోసం వేచి ఉన్నారు.

## భారతి బిల్డర్స్ సంస్థకు

## రూ. 4,74,17,729 కోట్ల భారీ జరిమానా

హైదరాబాద్,మార్చి13:మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కొంపల్లిలోని 'భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్' ప్రాజెక్టుకు సంబంధించి భారతీ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ కఠిన చర్యలు తీసుకుంది. కొనుగోలుదారులు దాఖలు చేసిన ఫిర్యాదులను విచారించిన అథారిటీ, బిల్డర్ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. 2021లో ప్రీ-లాంచ్ ఆఫర్ల ద్వారా కొనుగోలుదారుల నుండి భారీ మొత్తంలో నిధులు వసూలు చేసిన ప్రమోటర్, 24 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారు.

కనీస చట్టబద్ధమైన అనుమతులు గానీ, రెరా రిజిస్ట్రేషన్ గానీ లేకుండానే నిధులు సేకరించడం మరియు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. క్రమంలో, ప్రాజెక్టు పూర్తి అయ్యే సూచనలు కనిపించని నేపథ్యంలో, కొనుగోలుదారులు ఆ ప్రాజెక్టులో కొనసాగాల్సిన అవసరం లేదని అథారిటీ స్పష్టం చేసింది. బాధితులు చెల్లించిన పూర్తి మొత్తాన్ని తెలంగాణ రియల్ ఎస్టేట్ రూల్స్-2017 (రూల్ 15) ప్రకారం వడ్డీతో కలిపి 60 రోజుల్లో వాపసు చేయాలని ఆదేశించింది.

## మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే

హైదరాబాద్,మార్చి13(ఆర్ఎన్ఎ): మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చుడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్ట్‌ను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు.

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

(మొదటి పేజి (తరువాయి)

సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు.మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.

# గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు

(మొదటి పేజి (తరువాయి)

గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్టిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా



పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఇరాన్ అధ్యక్షుడు మసౌద్‌కు ప్రధాని మోడీ ఫోన్

న్యూఢిల్లీ,మార్చి13 ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఫోన్ చేశారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ తీవ్రత పెరగడం, యుద్ధంలో సామాన్య ప్రజలు, పౌరుల ఆస్తులు ధ్వంసం కావడంపై మోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ ఉద్రిక్తతల నడుమ ఇరువైపులా ఎవరూ వెనక్కి తగ్గని నేపథ్యంలో పరిస్థితులు విపరీత పరిణామాల వైపు దారితీస్తుం డటంపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారాయన. 'ఇరాన్ ప్రెసిడెంట్ డాక్టర్ మసౌద్ పెజెష్కియాన్‌తో ప్రాంతీయ పరిస్థితులపై చర్చించాను. అక్కడ ఉద్రిక్తతలు పెరగడం, పౌరుల ప్రాణనష్టం అలాగే పౌర మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లడంపై ఆందోళన చెందాను. భారతీయ పౌరుల భద్రత, వస్తువులు, నిరంతర ఇంధన సరఫరా వంటివి భారత్ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయి. అంతేకాకుండా.. శాంతి, స్థిరత్వానికి దేశం నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, సమస్యల పరిష్కారం కోసం చర్చలు, దౌత్యపరమైన జోక్యం అవసరమన్నాను' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా.. ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం నేటికి 14వ రోజుకు చేరుకుంది.

ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితులు యుద్ధానికి దారితీశాయి. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు ప్రారంభమైన వేళ ఇరాన్ ప్రధాని పెజెష్కియాన్‌తో తొలిసారి మాట్లాడారు మోదీ.

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో
5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్దంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువు కోవాల్సి ఉంటుంది.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్,మార్చి13రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమైన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు పగడ్బందీ ఏర్పాట్లు చేయడంతో ప్రశాంతంగా ముగిశాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి వెల్లడించారు. నిరంతర నిఘా, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిఘాను పటిష్టంగా అమలు చేయడం, పరీక్ష కేంద్రాల తనిఖీల వల్ల మాల్ ప్రాక్టీస్ కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. గత ఏడాది 2025లో రాష్ట్రవ్యాప్తంగా 115 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదవగా ఈ యేడాది 54 మాత్రమే కేసులు నమోదయ్యానట్లు వివరించారు. స్టేట్ అబ్జర్వర్లు, హైపవర్ కమిటీ, జిల్లా పరీక్షల కమిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు 10,426 కేంద్రాలను సందర్శించారని పేర్కొన్నారు. గత ఏడాది కంటే 1,876 కేంద్రాలను అధికంగా సందర్శించారని వివరించారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్



హైదరాబాద్,మార్చి13 ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రి÷-జడెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు.

పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

నవతరం
నేటితరం కోసం...
శనివారం 14 మార్చి 2026

# లహరి గ్రీన్ పార్క్ కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే వివేక్









కుత్బుల్లాపూర్, నవతరం: దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లోని లహరి గ్రీన్ పార్క్ కాలనీ లో గల సమస్యల గురించి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద కు విన్నవించుకోగా వారు స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు. అనంతరం వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. దాదాపు 1000 కుటుంబాల వరకు ఉండే ఈ కాలనీ లో రోడ్డు, స్ట్రీట్ లైట్స్ , వాటర్, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు తెలుపగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. కాలనీ లో గల రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కారం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటానని తెలియజేసారు. తప్పకుండా కాలనీ కి అన్ని వసతులు కల్పించేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బెంబెడి బుచ్చిరెడ్డి, ధర్మారెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, కామేశ్వరరావు, కాలనీ సెక్రటరీ వి. శ్రీనివాస్ రావు, ఆర్గనైసింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, మురళి కృష్ణ, ప్రశాంత్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న గొల్ల జాన్








కుత్బుల్లాపూర్, నవతరం: ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకుడు గొల్ల జాన్. పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాంధీనగర్ లోని రాయల్ ప్యాలెస్ లో శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయమైన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకుడు గొల్ల జాన్ హాజరై రమజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రమజాన్ మాసం ఉపవాసం, ప్రార్థనలు, దానం, సహనానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన కాలమని అన్నారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందించడంలో ఇలాంటి ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి పాల్గొనే ఈ కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని తెలిపారు. అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నక్క ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న గుమస్తా మధుసూదన్




కుత్బుల్లాపూర్, నవతరం: పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రోడమేస్త్రి నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ నాగార్జున స్కూల్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రషీద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయమైన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ యువజన నాయకులు బుచ్చిరెడ్డి హాజరై రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 127 డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి మొట్టే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు గుమస్తా మధుసూదన్, వెంకట్ అర్వ, మైనారిటీ నాయకులు షబ్బీర్, ముస్తాకిమ్ పాల్గొన్నారు. అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దుండిగల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సస్పెండ్


PROCEEDINGS OF THE ZONAL COMMISSIONER-QUTHBULLAPUR ZONE
Present :Sri.Sandeep Kumar Jha, IAS
Zonal Commissioner

Proc.No: C1/ZC/QPZ/CMC/2026. Dt: .02.2026

Sub: Quthbullapur Zone-Dundigal Circle- conduct of surprise raid by Anti Corruption Bureau on 19.02.2026 at the Office of Dundigal Circle - certain unauthorised transaction pertaining to Smt. Sanjana, Town Planning Supervisor - detrimental to public service integrity noticed - Suspension orders issued-Reg.

Ref: 1.Press Note issued by Anti Corruption Bureau official's 19.02.2026
2.Rule 3 of Telangana Civil Services (Conduct) Rules, 1964
3. Rule 8 of Classification,Conduct & Appeal (CCA) Rules -1991
4. Section 141 (B) of GHMC Act-1955

Vide ref 1st cited it was stated that during the recent searches/raids conducted by the Anti Corruption Bureau on Dt: 19.02.2026 at the O/o Dundigal Circle, certain material evidence (WhatsApp chats) pertaining to Smt. Sanjana, Town Planning Supervisor is preliminary found i.e unauthorized monetary transactions, suspected to be in the nature of illegal gratification, were routed to the firm belonging to the husband of Smt. Sanjana, Town Planning Supervisor working in Dundigal Circle.

The said activity prima facie indicate involvement in acts amounting to bribery and misconduct, which are violative of provisions stipulated vide ref 2nd cited, and are very much serious in nature and detrimental to public service integrity and therefore as per the provisions stipulated vide ref 3rd cited contemplate disciplinary action

In view of the above and under the provision conferred vide ref 4th cited, Smt. Sanjana, Town Planning Supervisor, Dundigal Circle is herewith placed under suspension with immediate effect, pending disciplinary proceedings and outcome of investigation by the Anti Corruption Bureau authorities

During the period of suspension:

- Smt.Sanjana shall not leave the headquarters without prior permission of the undersigned.
- She shall be entitled to subsistence allowance as per rules
- She is directed to hand over charge of her duties, etc. immediately to the Smt. Santha Sen,TPS,Nizampet Circle.

Sd/-
Zonal Commissioner
Quthbullapur Zone, CMC

To.
Smt. Sanjana, Town Planning Supervisor, Dundigal Circle No.59,CMC.
(Through proper channel).
Copy Submitted to:
1The Commissioner, Cyberabad Municipal Commissioner for kind ratification
2. The Superintendent of Police, Anti-Corruption Bureau, Hyderabad for favour of information.

Copy to:

దుండిగల్, నవతరం: కుత్బుల్లాపూర్ జోన్ దుంగిడల్ సర్కిల్లో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ (టీపీఎస్) సంజనను అవినీతి ఆరోపణలతో సస్పెండ్ చేశారు. జోనల్ కమిషనర్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 19న ఏసీబీ అధికారులు దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనధికారిక నగదు లావాదేవీలు ఆమె భర్తకు చెందిన సంస్థకు మళ్లించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఇందులో భాగంగా చర్యలు తీసుకున్నారు.

## అనిషా వలలో ఎం.డీ. ఖదీర్



హైదరాబాద్, నవతరం: మోత్కూర్ ఎస్.టి.ఓ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్గా పనిచేస్తున్న ఎండి. ఖదీర్, అధికారిక పనుల నిమిత్తం ఫోన్పే ద్వారా పలుమార్లు లంచాలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ?ఒక ఫిర్యాదుదారుడి జీతం బిల్లును మంజూరు చేయడానికి మొదట ఎక్కువ మొత్తం డిమాండ్ చేసిన అతను, చివరకు ఫిబ్రవరి 5, 2026న తన సహోద్యోగి ద్వారా రూ. 5,000 లంచంగా తీసుకున్నాడు. ఆ తరువాత, ఫిబ్రవరి 27న ఆదాయపు పన్ను కోతలు లేకుండా చేయడానికి అదే ఫిర్యాదుదారుడిని బ్లాక్మెయిల్ చేసి మరో రూ. 5,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించాడు. అదే రోజున, మరో ఫిర్యాదుదారుడి నుండి కూడా రూ. 5,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించాడు. ?ఈ అవినీతి చర్యలకు పాల్పడిన ఎండి. ఖదీర్పై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేశారు.

# కూలిన అమెరికా ఈఫ్యూయలింగ్ విమానం

**ఇరాక్‌లో కూలినట్లు ప్రకటించిన అమెరికా**

**తామే కూల్చామన్న ఇరాక్ రెబల్స్..తోసిపుచ్చిన అగ్రరాజ్యం**

వాషింగ్టన్,మార్చి13: అమెరికా వాయుసేనకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో గురువారం కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారో అమెరికా అధికారులు ప్రకటించలేదు. సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. రెండు సైనిక ట్యాంకర్ విమానాలు ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన జరిగినట్లు వెల్లడించింది. రెండో విమానం సురక్షితంగా దిగినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాక్‌కు చెందిన ఇస్లామిక్ రెసిస్టెన్స్ రెబల్ గ్రూప్ తామే అమెరికా విమానాన్ని కూల్చేసినట్లు ప్రకటించింది. ఈ గ్రూప్ ఇరాన్‌కు అనుకూలంగా పనిచేస్తోంది. ఆ సంస్థ అధికారిక టెలిగ్రామ్ ఛానెల్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. శత్రువుల దాడి లేదా ఫ్రెండ్లీ ఫైర్‌లో ఇది కూలిపోలేదని వెల్లడించింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు ఇరాన్ మీడియా చెబుతోంది. కేసీ-135 స్ట్రాటోట్యాంకర్‌లో కనీసం ముగ్గురు సిబ్బంది ఉండాల్సి ఉంటుంది. వీరిలో పైలట్, కోపైలట్, ఆపరేటర్ ఉంటారు. వీరితోపాటు నేవిగేటర్, మిషన్ ఆధారంగా అదనపు సిబ్బందిని తరలిస్తుంటారు. ఇరాన్ యుద్ధంలో తీవ్రమైన పనిఒత్తిడి ఉన్న కార్యక్రమం విమానాలకు గాల్లో ఇంధనం నింపడమే. వందల సంఖ్యలో అమెరికా, ఇజ్రాయెల్ విమానాలు దాడులకు వెళుతుండటంతో ట్యాంకర్ విమానాల అవసరాలు గణనీయంగా పెరిగాయి.

## మావోయిస్ట్ అగ్రనేత సంస్మరణ సభ

**హాజరైన 230 మందికి ఎన్ఐఎ నోటీసులు**

కరీంనగర్,మార్చి13 ఇటీవల మావోయిస్టు అగ్రనేత రామచంద్రారెడ్డి (వికల్ప్) అంత్యక్రియలు, సంస్మరణ సభకు హాజరైన మాజీ మావోయిస్టులపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దృష్టి సారించింది. ఈ క్రమంలో సుమారు 230 మందికి నోటీసులు జారీ చేయడం ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పెద్ద చర్చకు దారితీసింది. గతేడాది అక్టోబరు 18 న హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో మావోయిస్టు అగ్రనేతలు రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డిల జ్ఞాపకార్థం 'నారాయణపూర్ అమరుల సంస్మరణ సభ' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మాజీ మావోయిస్టులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. సభలో పాల్గొన్న వారిపై ఎన్ఐఎ ఆకస్మికంగా నోటీసులు జారీ చేసింది. ఈ సభలో పాల్గొన్న కొందరు నాయకులు ప్రభుత్వ వ్యతిరేక, వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా గాదె ఇన్నయ్యలాంటి వారిపై ఇప్పటికే దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. నిషేధిత సంస్థలతో సంబంధాలు లేదా ఆ సంస్థల భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారా అనే కోణంలో లోతైన విచారణ చేపట్టడానికి ఈ నోటీసులు ఇచ్చారు. జస్టిస్ చంద్రకుమార్, సోనీ సోరి, పినాకపాణి వంటి ప్రముఖులు ఈ సభలో పాల్గొనడం కూడా దర్యాప్తు సంస్థల దృష్టిని ఆకర్షించింది. నోటీసులు అందుకున్నవారిలో మెజారిటీ వ్యక్తులు హుజూరాబాద్, సైదాపూర్, భీమదేవరపల్లి, ముల్కనూరు, కమలాపూర్, ధర్మసాగర్, పరకాల, టేకుమట్ల, వేలేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. దశాబ్దాల క్రితమే జనజీవన స్రవంతిలో కలిసిపోయిన తమకు, ఇప్పుడు పాత సంబంధాల పేరుతో నోటీసులు రావడంపై మాజీ మావోయిస్టులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## చందానగర్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

**కాలి బూడిదైన ఫర్నీచర్ సామాన్లు**

హైదరాబాద్,మార్చి13 నగరంలోని చందానగర్ ప్రాంతంలో ఉన్న ఒక ఫర్నిచర్ దుకాణంలో గురువారం అర్ధరాత్రి తర్వాత భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని ఐదు అంతస్తుల్లో నిల్వ చేసిన ఫర్నిచర్ మొత్తం తగలబడింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. 7 ఫైర్ ఇంజన్లు, 11 వాటర్ ట్యాంకర్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. దుకాణం ఐదు అంతస్తుల భవనంలో ఉండటం, లోపల సోఫాలు, బెడ్‌లు, టేబుల్స్ తదితరాలు ఉండడం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీ లేదా ఇతర కారణాలు ఉండవచ్చని భావిస్తున్నారు.

## రాజకీయ పార్టీగా అవతరించడం చారిత్రాత్మక అవసరం

**కప్పాటి పాండురంగారెడ్డి**



హైదరాబాద్, నవతరం: ?తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని, నగరంలోని వారి నివాస కార్యాలయంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కప్పాటి పాండురంగారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి నేటి వరకు సాంస్కృతిక చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ జాగృతి, ఇప్పుడు ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయ పార్టీగా రూపాంతరం చెందడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు. ?"తెలంగాణ అస్థిత్వాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన కవిత, ఇప్పుడు అదే స్ఫూర్తితో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టుతుండడం హర్షణీయం అని అన్నారు. త్వరలోనే తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంది" అని పాండురంగారెడ్డి అన్నారు.

# మంత్రి తుమ్మల సొంత ఊరిలో గురుకులంలో ఫుడ్ పాయిజన్ కలకలం

- గండుగులపల్లి ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఘటన
- 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్టు సమాచారం
- చికెన్ తిన్న అనంతరం కడుపునొప్పి, వాంతులతో విద్యార్థుల ఇబ్బందులు
- విషయం బయటకు రాకుండా గోప్యంగా ఉంచినట్టు ఆరోపణలు
- ఇద్దరి పరిస్థితి విషమించడంతో సత్తుపల్లి డేకేర్ ఆసుపత్రికి తరలింపు
- మీడియాను లోపలికి అనుమతించని సిబ్బంది



భద్రాద్రి కొత్తగూడెం (దమ్మపేట) మార్చి 13(నారద) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. బుధవారం మధ్యాహ్నం వసతి గృహంలో చికెన్‌తో భోజనం చేసిన విద్యార్థుల్లో పలువురు అస్వస్థతకు గురయ్యారు. సుమారు 390 మంది విద్యార్థులు భోజనం చేసిన అనంతరం వారిలో 40 మంది కడుపునొప్పి, వాంతులు, అస్వస్థత వంటి లక్షణాలతో బాధపడినట్లు సమాచారం. అయితే ఈ ఘటన బయటకు రాకుండా పాఠశాల సిబ్బంది గోప్యంగా ఉంచినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అస్వస్థతకు గురైన విద్యార్థులకు మొదటగా వసతి గృహంలోనే చికిత్స అందించినట్లు తెలుస్తోంది. అయితే ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమించడంతో వారిని సత్తుపల్లి డేకేర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకుని పరిస్థితిని తెలుసుకోవడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులను, జర్నలిస్టులను వసతి గృహం లోపలికి అనుమతించకపోవడం మరో వివాదానికి దారి తీసింది. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత ఊరిలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం రాజకీయంగా కూడా చర్చకు దారితీస్తోంది. గురుకుల పాఠశాలల్లో ఆహార భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కూలిన అమెరికా ఈఫ్యూయలింగ్ విమానం

**ఇరాక్‌లో కూలినట్లు ప్రకటించిన అమెరికా**

**తామే కూల్చామన్న ఇరాక్ రెబల్స్..తోసిపుచ్చిన అగ్రరాజ్యం**



వాషింగ్టన్,మార్చి13: అమెరికా వాయుసేనకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో గురువారం కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారో అమెరికా అధికారులు ప్రకటించలేదు. సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. రెండు సైనిక ట్యాంకర్ విమానాలు ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన జరిగినట్లు వెల్లడించింది. రెండో విమానం సురక్షితంగా దిగినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాక్‌కు చెందిన ఇస్లామిక్ రెసిస్టెన్స్ రెబల్ గ్రూప్ తామే అమెరికా విమానాన్ని కూల్చేసినట్లు ప్రకటించింది. ఈ గ్రూప్ ఇరాన్‌కు అనుకూలంగా పనిచేస్తోంది. ఆ సంస్థ అధికారిక టెలిగ్రామ్ ఛానెల్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. శత్రువుల దాడి లేదా ఫ్రెండ్లీ ఫైర్‌లో ఇది కూలిపోలేదని వెల్లడించింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు ఇరాన్ మీడియా చెబుతోంది. కేసీ-135 స్ట్రాటోట్యాంకర్‌లో కనీసం ముగ్గురు సిబ్బంది ఉండాల్సి ఉంటుంది. వీరిలో పైలట్, కోపైలట్, ఆపరేటర్ ఉంటారు. వీరితోపాటు నేవిగేటర్, మిషన్ ఆధారంగా అదనపు సిబ్బందిని తరలిస్తుంటారు. ఇరాన్ యుద్ధంలో తీవ్రమైన పనిఒత్తిడి ఉన్న కార్యక్రమం విమానాలకు గాల్లో ఇంధనం నింపడమే. వందల సంఖ్యలో అమెరికా, ఇజ్రాయెల్ విమానాలు దాడులకు వెళుతుండటంతో ట్యాంకర్ విమానాల అవసరాలు గణనీయంగా పెరిగాయి.

## తిరుమల శ్రీవారి సేవలో రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, రాజన్న సిరిసిల్ల నారద ప్రతినిధి : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ కి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా పాడి పంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని, ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు.

## జ్యువెలరీ షాపులో దొంగతనం

**తాళాలు పగులగొట్టి ఆభరణాల చోరీ**




జగిత్యాల,మార్చి13 జగిత్యాల జిల్లాలో దొంగలు రెచ్చిపోయారు. మెట్‌పల్లిలో తాళాలు పగులగొట్టి ఓ ఆభరణాల షాపులో చోరీకి పాల్పడ్డారు. లాకర్ తెరిచేందుకు విఫలయత్నం చేశారు. 30 గ్రాముల బంగారం ఎత్తుకెళ్లారు. ఉదయం షాపు తాళాలు పగులగొట్టి ఉండటంతో గమనించిన షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇటీవల కాలంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. పోలీసులు గస్తీని పెంచి రక్షణ కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


## మావోయిస్ట్ అగ్రనేత సంస్మరణ సభ

**హాజరైన 230 మందికి ఎన్ఐఎ నోటీసులు**



కరీంనగర్,మార్చి13 ఇటీవల మావోయిస్టు అగ్రనేత రామచంద్రారెడ్డి (వికల్ప్) అంత్యక్రియలు, సంస్మరణ సభకు హాజరైన మాజీ మావోయిస్టులపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దృష్టి సారించింది. ఈ క్రమంలో సుమారు 230 మందికి నోటీసులు జారీ చేయడం ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పెద్ద చర్చకు దారితీసింది. గతేడాది అక్టోబరు 18 న హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో మావోయిస్టు అగ్రనేతలు రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డిల జ్ఞాపకార్థం 'నారాయణపూర్ అమరుల సంస్మరణ సభ' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మాజీ మావోయిస్టులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. సభలో పాల్గొన్న వారిపై ఎన్ఐఎ ఆకస్మికంగా నోటీసులు జారీ చేసింది. ఈ సభలో పాల్గొన్న కొందరు నాయకులు ప్రభుత్వ వ్యతిరేక, వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా గాదె ఇన్నయ్యలాంటి వారిపై ఇప్పటికే దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. నిషేధిత సంస్థలతో సంబంధాలు లేదా ఆ సంస్థల భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారా అనే కోణంలో లోతైన విచారణ చేపట్టడానికి ఈ నోటీసులు ఇచ్చారు. జస్టిస్ చంద్రకుమార్, సోనీ సోరి, పినాకపాణి వంటి ప్రముఖులు ఈ సభలో పాల్గొనడం కూడా దర్యాప్తు సంస్థల దృష్టిని ఆకర్షించింది. నోటీసులు అందుకున్నవారిలో మెజారిటీ వ్యక్తులు హుజూరాబాద్, సైదాపూర్, భీమదేవరపల్లి, ముల్కనూరు, కమలాపూర్, ధర్మసాగర్, పరకాల, టేకుమట్ల, వేలేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. దశాబ్దాల క్రితమే జనజీవన స్రవంతిలో కలిసిపోయిన తమకు, ఇప్పుడు పాత సంబంధాల పేరుతో నోటీసులు రావడంపై మాజీ మావోయిస్టులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



హైదరాబాద్,మార్చి13: దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గుముఖం పట్టాయి. గురువారంతో పోలిస్తే నేశుక్రవారం నాటి మార్కెట్లలో గోల్డ్, సిల్వర్ రేట్లు ఇంకాస్త దిగొచ్చాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో బంగారం, వెండి రేట్లను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధరపై రూ.980 పతనమై రూ.1,61,240కు చేరగా.. 22 క్యారెట్ల 10 గ్రాములపై రూ.900 తగ్గి రూ.1,47,800 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. క్రితం రోజుతో పోలిస్తే కిలో వెండిపై రూ.100 తగ్గింది. ప్రస్తుతం మార్కెట్లో కిలో వెండి ధర రూ.2,79,900గా ఉంది. అయితే.. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమే ధరల తగ్గుదలకు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

## సమన్వయంతో పరకాల పట్టణ అభివృద్ధి వేగవంతం చేయాలి:

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

*పరకాల మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు*

*పట్టణ అభివృద్ధికి అధికారులు--ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని సూచన*

*తాగునీరు, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి*

*పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశం*



పరకాల మార్చి 13(నారద)పరకాల పట్టణ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సూచించారు. శుక్రవారం పరకాల పట్టణంలోని మున్సిపాలిటీ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్ల వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## జెఇఇ దరఖాస్తుదారులకు ఛాన్స్

హైదరాబాద్,మార్చి13 జేఈఈ మెయిన్ సెషన్-2 పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలనే వారికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుభవార్త చెప్పింది. దరఖాస్తు చేసుకొనేందుకు మరో చాన్స్ ఇచ్చినట్టు పేర్కొన్నది. విద్యార్థుల నుంచి పెద్దఎత్తున వినతులు వచ్చిన నేపథ్యంలో రిజిస్ట్రేషన్ విండోను అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించింది. గురువారం నుంచి శుక్రవారం రాత్రి 9 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

## చందానగర్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

**కాలి బూడిదైన ఫర్నీచర్ సామాన్లు**

హైదరాబాద్,మార్చి13 నగరంలోని చందానగర్ ప్రాంతంలో ఉన్న ఒక ఫర్నిచర్ దుకాణంలో గురువారం అర్ధరాత్రి తర్వాత భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని ఐదు అంతస్తుల్లో నిల్వ చేసిన ఫర్నిచర్ మొత్తం తగలబడింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. 7 ఫైర్ ఇంజన్లు, 11 వాటర్ ట్యాంకర్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. దుకాణం ఐదు అంతస్తుల భవనంలో ఉండటం, లోపల సోఫాలు, బెడ్‌లు,టేబుల్స్ తదితరాలు ఉండడం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com